ప్రతిక్రియలో ప్రణయం

ఎ మ్. లీలాకుమారి

పందిట్లో భోజనాలకి విస్తళ్లు వేస్తున్నారు. పడ్డవమనుషులు పందడిగా ఇటూఅటూ తిరుగుతున్నారు. "ఏమక్కా, పెళ్ళివారిని పిలిచివచ్చారా ఎవరన్నా?" మోహనరావు గారు కేకేశారు. అదివిన్న రుక్మిణమ్మ గబగబా లోపలికిపోయి చిన్నకూతురు లలితని పిలిచి "నువ్వెళ్లి కాస్తనిడిదిలో వాళ్లందరికీ బొట్టు పెట్టి భోజనానికి రమ్మని చెప్పిరామ్మా. నేను పనిలోవున్నాను," అన్నది. "సరే" అని బయలుదేరింది లలిత.

మోహనరావుగారికి ఇద్దరు కూతుళ్ళు. కొడుకులు లేరు. పెద్దకూతురు పద్మ. పెళ్లి రాత్రే జరిగింది. పద్మ ఇంటరుప్యాసైంది. చిన్నమ్మాయి లలిత ఆయేడే స్కూలుఫైనలు ప్యాసై కాలేజీలో చేరింది. లలిత ఒక్క ముక్కలో చెప్పాలంటే చక్కనిచుక్క. పద్మకంటే బాగా పసిమిఛాయ కలది. పద పోలికల్లో పడుచు. నీలం జరీగళ్లా పావడామీద జరీపూల పట్చటి సోణీ వేసుకుంది. పొడుగాటిజడ చివరకుచ్చులు బరువుగా వేళ్లాడుతున్నాయి. తలత్రిప్పినపుడల్లా జాకెలు తాళం వేస్తున్నట్లు కదులుతున్నాయి. మెళ్లో చిన్న నెక్లెసు, చేతులకి రెండు జతలగా జాలువున్నాయి. పెద్దపెద్దకళ్లు నూటిగా చూస్తూవుంటాయి. పచ్చనిపాదాలపై పావడాకుచ్చెళ్లు వాట్యకూడుతుండగా ఒక చేత్తో కుంకుమ భరిణ పట్టుకుని, రెండోచేత్తో ముందుకి వేసుకున్న కుచ్చులు సద్దుకుంటూ విడిదికి బయలుదేరింది. విడిది ఎక్కువదూరం లేకపోయినా మండుటెండలో పడిచిరాపటంవల్ల మొహమంతా చెమట పట్టింది. నుదుటఉన్న చెమట తుడుచుకుంటూ విడిదిలో అడుగుపెట్టింది లలిత. పెళ్ళివారందరూ ఇంకా భోజనానికి పిలుపు రాలేదేమో అని ఎదురుచూస్తూ తలోమూలా కూచుని కబుర్లు చెప్పుకుంటున్నారు. పెళ్ళికొడుకు మధ్యమధ్య కాఫీ పానీయం సేవిస్తూ స్నేహితులతో పేకాట ఆడుతున్నాడు.

లలిత నెమ్మదిగా ఆడవాళ్ళున్నచోటికి వెళ్ళి పెళ్ళికొడుకు తల్లిగారితో "భోజనాలకి రమ్మన్నారండీ మిమ్మల్ని" అంటూ అందరికి బొట్టు పెట్టింది. 'అలాగే వస్తున్నామమ్మా" అన్న దావిడ. అమ్మయ్య వచ్చిన పని అయింది కదా అని వెనుతిరిగి బయలుదేరింది లలిత. గుమ్మం దగ్గర బల్లమీద పెళ్ళికొడుకు పినతండ్రి కొడుకు కృష్ణ కూచుని వున్నాడు. మొన్నీమధ్యనే బి. ఏ. ప్యాస యాడు. ఎప్పుడూ అందర్నీ నవ్విస్తూ నవ్వుతూ చలాకీగా వుంటాడు. కృష్ణ తల వంచుకుని పోతున్న లలితను చూసి "ఏమండీ ఆడవాళ్ళని పిలిచి వెళ్ళిపోతున్నారు. మాకు ఇవాళ శివరాత్రేనా?" అన్నాడు నవ్వుతూ. పోతున్నదల్లా చటుక్కున ఆగి తలెత్తి చూసింది లలిత. అతను భారీగా, చామన చాయగా వున్నాడు. కళ్ళలో చిలిపితనం చిందులుత్రొక్కుతోంది. బ్లూ పాంట్ లైట్ బ్లూ బుషర్టు వేసుకొని ఆమె కళ్ళకి ఎంతో అందంగా కనిపించాడు. చెదరిన జుట్టు మొహంమీద పడుతోంది. లలిత చాలా గడసరి. కూటికి కూట కక్కిమని మొహమ్మీద కొట్టినట్లు జవాబు చెప్తుంది, ఎవరితోనూ కూట పడదు.

వెంటనే "ఆడవాళ్ళకయితే బొట్టు పెట్టాను. మరి మీకూడా"... అంది. "ఆ-ఆ...దయచేసి ఆ పనిమాత్రం చెయ్యకండి. ఊరికే రమ్మనిచెప్పే జాతుండి" అన్నాడు కృష్ణ. మరేమీ మాట్లాడకుండా వెళ్ళిపోయింది ఇంటికి. కాని ఆ అబ్బాయే మనసులో మెదులుతున్నాడు. 'ఎంత చిలిపివాడు' అని నవ్వుకుంది లలిత.

భోజనాలు అయాయి. అందరూ చేతులు కడుక్కుని వెళ్తున్నారు. అక్కడే ద్వారం దగ్గరనుంచుని లలితే అందరికీ కిళ్ళీలు అందిస్తోంది. ఇంతలో పెళ్లికొడుకూ, కృష్ణ ఒకరి వెనుక ఒకరు వచ్చారు. వాళ్ళిద్దరికీ తను ప్రత్యేకంగా పచ్చిమిరపకాయలు వేసి కట్టిన కిళ్ళీ లందించింది ఇంకా చిలిపితనం పోని లలిత. అతను ఆమె కళ్ళల్లోకి నూటిగా చూసి కిళ్ళీ తీసుకుని వెళ్ళిపోయాడు. ఆమె పళ్లు రుళ్లుమంది ఎందుకో.

అందరూ విడిదికి చేరారు. కృష్ణ ఆలోచిస్తూ కిళ్ళీ నోట్లో వేసుకుని నములుతున్నాడు. 'అబ్బా: ఇదేమిటి కిళ్ళీ ఇంత కారంగావుంది'అని చటుక్కున ఉమ్మేశాడు. అందులో నీమ మిరపకాయ అతన్ని వెక్కిరిస్తూ కనిపించింది. "హోయ్, భగవాన్" అనుకున్నాడు కృష్ణ. ఈ పనిచేసిన దెవరో తెలుసుకోటానికి ఎక్కువసేపు పట్టలేదతనికి. నవ్వుకుంటోంది. నీమ మిరపకాయ అయేం. సామాన్యమా మరి?

★ ప్రతిక్రియలో ప్రణయం ★

పంచదార తినగానిగా ఒక గంటకి కొద్దిగా బాగా ఉపశమించింది. పెళ్ళికొడుకు తేలిగా కలవాడవటంవల్ల కొద్దిగా కారం తగలగానే పుమ్మేశాడు. లలితని తలుచుకుంటూ తినటం వల్ల కృష్ణ బాగా నమిలేశాడు పాపం. 'ఈ పిల్ల ఏమో అనుకున్నానుకాని భలే గడుసుదే. నా దుంప తెంపింది. దీనికి ప్రతిక్రియచేసి తీరవలసిందే' అని నిశ్చయించుకున్నాడు.

మూడో రోజు అక్కతో మూడునిద్రలకి పెళ్ళివారి వూరు వెళ్ళింది లలిత. కృష్ణకి ఎప్పుడూ ఒకటే ఆలోచన, ఎలా ఆమె నేడిపించటం. ఇంతికంటె మంచిసమయం దొరకదు. ఆ వూరెళ్ళిన మరునాడు మధ్యాహ్నం పద్మ నిద్రపోతోంది. పెళ్ళికొడుకు స్నేహితులు కారమ్స్ ఆడుతున్నారు. చుట్టాలందరూ ఎండకి చాపచుట్టల్లా పడ్డారు. లలితకి నిద్ర రాలేదు. ఏమీ తోచటల్లేదు. హాల్లో వాలుకుర్చీలో పడుకుని ఏదో పుస్తకం చదువుకుంటోంది. ఇంతలో ఏదో పనిమీద హాల్లోకి రాబోయి కృష్ణ ఆమెను చూస్తూ అలాగే నిలబడిపోయాడు. తెల్లటి పట్టు పరికిణీ జార్జెటువోణీ వేసుకుంది. ఎఱ్ఱటి జాకెట్టు తొడిగి ఒయ్యారంగా పరిగి కూర్చుంది. తలనిండా మల్లెపూలు పరిమళాన్ని నలుదిక్కుల వెదజల్లుతున్నాయి. తెల్లచీరున్న తలుపులోనించి వెచ్చటిగాలి వస్తోంది. ఆ గాలికి ఆమె ముంగురులు ఫాల భాగంతో పయ్యాటలాడుతున్నాయి. కథ రసపట్టులో వుండటంవల్ల ఆమె దాదాపు పరిసరాల్నే మర్చిపోయింది. సోగదేలిన ఆమె కొటుకు కళ్లు పుస్తకంలోని అక్షరాల్నే దీక్షగా చూస్తున్నాయి. అబ్బ! అజంతాశిల్పాన్ని జ్ఞప్తికి తెస్తోంది. ఈ అందం అంతా ఎవరిసొత్తో, ఆ అదృష్టవంతుడెవరో అనుకుని నిట్టూర్చాడు కృష్ణ. వెంటనే అతనికి తన నిశ్చయం గుర్తుకొచ్చింది. తనవంత ఎడిపించింది ఈ మేగా! అతని చిలిపిబుర్రలో ఒక ఆలోచన తళుక్కుమంది. నెమ్మదిగా అడుగులు వేస్తూ ఆమె వెనక్కి వచ్చి జడరిబ్బను పట్టీ కొంగుకి ముడివేసి గప్‌చిప్‌గా వెళ్ళిపోయాడు. కొంచెం సేపటికి ఏమీ ఎరగనట్టు హాల్లోకి వచ్చాడు. అతన్ని చూసి గబుక్కున లేవబోయింది లలిత. కాని జడ వెనక్కి లాగటంవల్ల కాలు మెలికపడి కుర్చీతో సహా క్రింద పడిపోయింది. కుర్చీకోడు నుగుటికి కొట్టుకుని కొద్దిగా రక్తం వచ్చింది. అరెరె, అంటూ వచ్చి ఆమెని లేవదీసి రిబ్బను విప్పేశాడు కృష్ణ. ఆమెకు తెలుసు, ఈ పని ఎవరు చేసిందీ. మొహం కందగడ్డయింది. కళ్ళనించి రెండు కన్నీటి చుక్కలు కూడా రాలాయి పాపం! కృష్ణకూడా ఇంత జరుగుతుందనుకోలేదు. ఏదో తమాషా చేద్దామనుకున్నాడు కాని. వెంటనే తడిగుడ్డతో రక్తాన్ని తుడుస్తూ 'బాగా దెబ్బ తగిలిందా లలితా' అన్నాడు. 'ఏం సంతోషంగా వుందా? అన్నది కటకారంగా, అతని చేతిని విదిలిస్తూ. "లేదు లలితా! నన్ను క్షమించు" అన్నాడు కృష్ణ. అతనికళ్ళలో బాధతొంగిచూస్తోంది. ఆమెకి బాధ కలిగింది." అయ్యో నేను చేస్తేకదా, అతను కూడా ఇలా చేశాడు" అనుకుని అక్కడినించి లేచిపోయింది దెబ్బ తడుముకుంటూ.

ఆరోజునించి కృష్ణ దిగులుగా వుంటున్నాడు. మునుపటిలాగా చలాకీగా మాట్లాడడం మానేశాడు. అతని మొహంలో చిలిపితనం స్థానే గాంభీర్యం ఆవరించింది. రేపు లలిత వెళ్ళిపోతుందనగా రాత్రి చల్లగాలికి ఆరుబయట మంచం వేసుకుని పడుకుంది. అప్పుడే బయటనుంచి వస్తున్న కృష్ణ ఆమెని చూసి దగ్గరకి వెళ్ళాడు. చందమామని చూస్తున్న లలిత ఉలిక్కిపడి అతన్ని చూసి లేచికూచుంది. భయంగా చుట్టుపక్కల చూడసాగింది ఎవరన్నా వున్నారేమోనని. "భయపడకు లలితా! నిన్ను నేనేమీ చెయ్యను. కాని నీకింకా నామీదకోపంపోలేదా! నీవు నన్నుక్షమిస్తే కాని నా మనసు శాంతించదు" అంటూ మంచంమీద కూచున్నాడు కృష్ణ. లలిత చటుక్కున లేచి నుంచుని "ఏమిటండీ ఇదిని ఎవరన్నా చూసే ఏమనుకుంటారు?" అన్నది కోపంగా. "ఏమీ అనుకోరుగాని నా ప్రశ్నకు జవాబు చెప్పి లలితా!" అన్నాడు. అతని కళ్లల్లో ఎంతో ప్రాధేయత కనిపిస్తోంది. లలిత మాట్లాడకుండా నుంచుంది. "ఏం లలితా" అన్నాడు. ఆమె కన్నులు రెపరెపలాడాయి. పెదవులమీద చిరునవ్వు విరిసింది. పన్నెల కన్న మిన్నగావున్న ఆమె మధుర మంద హాసం అతనికి స్పష్టంగా గోచరించింది. దాన్నిబట్టి ఆమె తన్ను క్షమించిందని గ్రహించి "నిజంగా....నిజంగా...నన్ను క్షమించావా లలితా!" అంటూ ఆమెచేతిని హృదయానికి హత్తుకున్నాడు. "ఎవరన్నా చూస్తారు. విడవండి," అంటూ విదిలించుకుని లోపలికి తుర్రుమంది. కృష్ణ హృదయంలో వేయి వీణ లొక్కసారి మ్రోగినట్లయింది. చల్లని మలయమారుత మొకటి అతన్ని మృదువుగా తాకింది. అలాగే చిరునవ్వుతో నిద్రపోయాడు కృష్ణ.

* * *

లలితని తప్ప ఎవరినీ చేసుకోనని కృష్ణ పట్టుపట్టటంవల్ల ఆమెకూడా ఇష్టపడటంవల్ల రెండేళ్ళ తరువాత పెద్దల సమక్షంలో వైభవంగా వివాహం జరిగింది. శోభనం నాటరాత్రి మంచా న్నానుకుని తలవంచుకు నుంచున్న లలితను తన పక్కన కూర్చోపెట్టుకుంటూ "లలితా! నీవు చేసినపనికి కోపంవచ్చి నీకు ప్రతిక్రియ చేద్దామనుకున్నాను, అదే ప్రణయంగా మారి మన పరిణయం జరిపిస్తుందనుకోలేదు సుమా! నేను ఏ యువతికోసమయితే కలవరించానో ఆమె నాకు లభించింది. ఈ జీవితాని కిదిచాలు" అన్నాడు. ఆమె సిగ్గుతో తలవంచుకుంది. ఆకాశంలో ఒక తార తళుకుమంది చంద్రుణ్ణి చూసి. ★

మీరు తెలుసుకోవడం మంచిది



దాంపత్య సుఖాలు అనుభవించుచుకూడ, ఆపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోనడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు కనిపెటిన సవినమైన 21 మార్గాలు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భంరాకుండా చేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు, అవసరమైన చోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 8-50. పోను ఖర్చులు ఉచితం. మూర్తి & వినాయకం, 83, పీటర్సు రోడ్డు, మద్రాసు-14కు ఉత్తరంవ్రాస్తే మీకుకూడ ఒక పుస్తకం వి. పి. ద్వారా పంపబడును.